RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 339 పేజీలు - 08 బుధవారం 29 అక్టోబర్ 2025

## శృంగేరీ పీఠాధిపతిని కలుసుకున్న సిఎం రేవంత్

**- వేములవాడ ఆలయ విస్తరణపై చర్చలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్28:** హైదరాబాద్ పర్యటనలో ఉన్న శృంగేరీ పీఠం ఆచార్య శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామిని సిఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలసి శంకరమఠంలో వేంచేసి వున్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో వేములవాడ ఆలయ పునరుద్దరణ పనులపై చర్చించారు. సంప్రదాయ దుస్తుల్లో వెళ్లి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే సిఎంకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు.



## మావోయిస్టులకు భారీ దెబ్బ

పలువురు అగ్రనేతల లొంగుబాటు

డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు

పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు

లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి




## సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

- టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే
- సినీ కార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్28:** ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి మిగతా2లో...

## ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

- కంపెనీలకు రూ.37,952 కోట్ల చెల్లింపులు
- కేంద్ర కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి మిగతా2లో...

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**- 8వ వేతన సవరణ కమిషన్‌కు కేబినెట్ ఆమోదం**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల.. జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈపే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా మిగతా2లో...

## విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

- గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్28:** రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా మిగతా2లో...

## ఎఐ టెక్నాలజీతో అప్రమత్తం

- డీప్‌ఫేక్ మోసాలతో జాగ్రత్త
- సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సిపి సజ్జనార్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్28:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలో కీలకంగా మారింది. ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది. ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు మిగతా2లో...



## మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్‌లు

**- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, మిగతా2లో...

## జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

**- డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు**



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 28:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిగతా2లో...

## హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పొన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్





**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 28:** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం మిగతా2లో...

## మొంథా తుపానుపై పిఠాపురంలో అప్రమత్తత..

**- గంట గంటకు సమీక్షిస్తున్న పవన్ కల్యాణ్**



# మావోయిస్టులకు భారీ దెబ్బ

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 28:** మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్టాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మొంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.

# ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

(మొదటి పేజీ తరువాయి)

జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్ఫేట్ , మోనో అల్యూమినియం ఫాస్ఫేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు. తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై దిశానిర్దేశర చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వేళల్లో సత్వరం స్పందించాలన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్ రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు. సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# మొంథా తుపానుపై పిఠాపురంలో అప్రమత్తత..

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాను ప్రభావం పిఠాపురం నియోజకవర్గంపై తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సర్వ సన్నద్ధతతో ఏర్పాట్లు చేశారు. పవన్ కళ్యాణ్ నిరంతరం నివేదికలు విశ్లేషించి అధికారులతో చర్చిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట తదితర తీర ప్రాంత గ్రామాల్లో సహాయక చర్యల పర్యవేక్షణకు గ్రామానికి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. 34మంది సభ్యులతో ఒక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పిఠాపురం నియోజకవర్గంలో అప్రమత్తంగా ఉంది. 34 బోట్లు సిద్ధం చేశారు. వీరికి తోడుగా 12 మంది సభ్యుల క్విక్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, 12 మంది గజ ఈతగాళ్ళు ఉన్నారు. పిఠాపురం కేంద్రంగా ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పని చేస్తోంది.

# ఎఐ టెక్నాలజీతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

పంపడం, వీడియోలు తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాల్సి ఉంటుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఈ విషయంలో ప్రజలకు హెచ్చరిక చేశారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త అవసరమని అన్నారు. సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, క్షిఖలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. ఎఐ మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే మన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త ? పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదన్నారు. ఇలాంటి మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. ఎఐ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక చిన్న జాగ్రత్త ? పెద్ద మోసాల నుండి కాపాడుతుంది అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు సాగుతున్నామన్నారు.గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు.ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్‌ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# హరీష్ రావుకు పితృవియోగం

(మొదటి పేజీ తరువాయి)

ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెశిశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు.

# నేటికీ మహిళలకు నిజమైన గౌరవం దక్కడం లేదు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో మంగళవారం రోజున బాస్కో సేవా కేంద్రం హైదరాబాద్ వారి స్వచ్ఛంద సంస్థ ఆదేశానుసారం నీడ్స్ మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లింగ సమానత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలపై పురుషులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ బలహీన వ్యవస్థలో నేటికి మహిళలకు నిజమైన గౌరవం దక్కడం లేదు.సామాజిక అభివృద్ధిలో పురుషులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలను అభినందించడం కాదు పెంపకంలో మహిళలందరితో గౌరవంతో మెలగాలని దంపతులు తీర్మానించుకున్నప్పుడు లింగ సమానత్వంకి బీజం పడుతుంది అన్నారు.తెలంగాణ కోఆర్డినేటర్ అర్కల శిరీష మాట్లాడుతూ అమ్మాయిలు అబ్బాయిలనే వ్యత్యాసాలు చూపకుండా అందరికీ ప్రాధాన్య ఇచ్చినప్పుడు పిల్లలలో ఎక్కువ తక్కువ భావనలురావు అన్నారు.ఈ కార్యక్రమంలో యువత గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెసు అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

**- ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షుడు,కార్యనిర్వాహక అధ్యక్షుడు,మండల నాయకుల ఆధ్వర్యంలో...**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మంగళవారం రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమ్మత్ నగర్ డివిజన్ 166 బూత్‌లో విస్తృతంగా పర్యటించి ప్రతి యొక్క ఇంటికి తిరిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుపై ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు (ఎం)మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్తార్ల అనిల్,మండల నాయకులు దొంతరబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

# దత్తాయపల్లిలో ధ్యానం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం పట్ల తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరు గాలం కష్ట పడి పండించిన పంటను రైతులు మధ్య దళారులకు ధాన్యం అమ్మి మోస పోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఐకేపీలో ధాన్యం అమ్మిన రెండు రోజుల వ్యవధిలోనే డబ్బులు తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల తాహశిల్దార్ దేశ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్,మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్,మండల సమైక్య సీసీ రమణ,దత్తాయపల్లి, వేల్పుపల్లి,వెంకటాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, కూరెల్లి రాజాలు గౌడ్,రాగుల శ్రీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఐనాల మహేందర్ రెడ్డి,దేవరుప్పల బాలయ్య,ధ్యాన బోయిన బొందయ్య,గుగులోతు దూప్ సింగ్ నాయక్,కల్లూరి వాసుదేవ రెడ్డి,గాజె మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు, పసుల సత్యనారణ యాదవ్, ధ్యాన బోయిన నవీన్,ధ్యాన బోయిన నరేష్,ఆరుట్ల ఉదయ్ రెడ్డి,ఏనుగు సిద్ధులు,గుంటి మహేష్ యాదవ్,వివిధ గ్రామాల రైతులు,గ్రామస్థులు,నాయకులు,పాల బాల్ శెట్టి గౌడ్, కొండం బాలయ్య గౌడ్,మార్క ఆంజనేయులు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,ధ్యాన బోయిన యాకూబ్,గువ్వ ఆంజనేయులు, పాల్గొనడం జరిగింది.

# రామాలయానికి నగదు అందజేత



తొలి అక్షరం/గణపురం: మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి గణపురం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. వచ్చే నెల నవంబర్ 14, 15, 16 తేదీల్లో జరగనున్న కళ్యాణోత్సవం, గణపతి, శివలింగ, నవగ్రహ, అష్టబలిపీఠ కుంభాభిషేకాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం గణపురం మాజీ ఎంపీటీసీ దుగ్యాల సుమతి దేవేందర్ రావు దంపతులు ఆలయ అభివృద్ధికి రూ.10 వెల 516 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు నగదుగా అందజేశారు. అర్చకులు మునునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్, గోరంటల రాజన్న, గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించిన మహిళలు

**● కొలనుపాకలోని శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ఆలయంలో...**





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ లక్ష్మి – వీరనారయణ స్వామి ఆలయం ప్రాంగణంలో వేద పండితులు పాండురంగ శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత వైబోవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధాంతి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ అన్నవరంలో సత్యనారాయణ స్వామి కొలనుపాకలోని వీరనారాయణ స్వామి ఇద్దరు ఒకే సాములని వారు అన్నారు.భక్తులు ప్రసన్న, పెద్ద లక్ష్మీ మాట్లాడుతూ సామూహికంగా సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలోని పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని వారు భగవంతుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత,శిరీష, లావణ్య,లలిత,సుమ,అరుణ, చండీశ్వర్,శ్రీనివాస్,నర్సింలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: మార్కెట్ ఛైర్మన్ రేఖ బాబురావు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు కోరారు. మంగళవారం భువనగిరి మున్సిపల్ పరిధిలోని బోమ్మాయి పల్లిలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో అంజిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామలింగంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు. గ్రేడ్–ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, గ్రేడ్–బీ రకానికి రూ.2319 మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధికారులకు సూచించినట్లు ఆమె తెలిపారు.రైతుల ధాన్యం వర్షానికి తడవకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు కావలసిన టార్పాలిన్ కవర్లు,ప్రతి కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్,చిన్నం శ్రీనివాస్,తాడూరి నరసింహ,రంగ కృష్ణ,మాజీ కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్,నల్గొండ ప్రభాకర్,గుమ్మి డెల్లి రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్





తొలి అక్షరం/రేగొండ/గణపురం, 27 అక్టోబర్ 2025: భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు(జాతర) – 2025 గోడ పత్రికను ఈరోజు ఉదయం గణపురం మండలం బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వరస్వామి వారి జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవ, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబించే ఈ జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇప్పటికే రూ.200 లక్షల నిధులు కేటాయించినట్లు, అట్టి అన్ని పనులు పూర్తి కావస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# లింగరాజుపల్లిలో కరెంటు షాక్‌తో సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28: యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో మంగళవారం రోజు ఉదయం 8 గంటలు బూషి గణేష్ వయసు 26 ఇంటి సమీపంలో ఉన్న11కేవీ వైరు వలన విద్యుత్ షాక్ కు గురై మరణించినాడు. కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మాగంటి సునీత కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

**- ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రచారం**




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28: జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్ పరిధిలో వీకర్ సెక్షన్ కాలనీలో మాగంటి సునీత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కాలనీవాసులను కోరిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో మంగళవారం రోజు ఆలేరు మండలం పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న కళలను ఆదరించండి..



తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 28:ప్రపంచ కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న బుర్ర కథ కళాకారుల కళ్లెం సాయిలు పార్వతమ్మ గార్లను సామాజిక కార్యకర్త నోముల యాదగిరి గారు సత్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో నాటి కలలపై ఆధారపడుతూ గ్రామాలలో సార్థకాన్ల రూపంలో తాంబూర దీన్నిసా అంజలి లాంటి వాయిద్యాలతో గత 50 సంవత్సరాల నుండి అనేక రకాల కళలతో ప్రజలను ఆకట్టుకునే కథలతో కూటగడుపుకున్న సంఘటనలు కోకోల్లలని ఆనాటి జానపద, వృత్తి కలలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేస్తూ నాటి కలలను బతికించుకోవడం కోసం అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భాన్ని గుర్తు చేస్తూ ఈ రోజు వృత్తి కళలతో ఆధారపడిన కుటుంబాన్ని సత్కరించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో... ఆర్టిఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కన్వీనర్ కళ్లెం ధర్మ నీల , ధర్మానందన్ , సామాజిక కార్యకర్త వేముల సైదులు, కన్నెబోయిన నరసింహ, సుర్వి శివ, నోముల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎస్సైగా ఎంపికైన ములుగు SHOకి జిల్లా ఎస్పీ అభినందన



తొలి అక్షరం/ములుగు 28 : మంగళవారం నెలవారి సమీక్షలో భాగంగా అత్యుత్తమ సేవలు కనబరిచిన ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐ పి ఎస్ నగదు రివార్డ్ మరియు ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఉత్తమ ఎస్ఐగా ఎంపికైన ములుగు ఎస్ఐ ని అడిషనల్ ఎస్పీ శివ ఉపాధ్యాయ , ములుగు డిఎస్పి రవీందర్ గ, ములుగు సిఐ సురేష్ గారు, మరియు ఇతర అధికారులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 30న జరిగే విద్య సంస్థల బంద్ జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 28:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం, స్థానిక సీఐటీయూ ఆఫీస్ లో జరిగింది. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఈ నెల 30వ తేదీన బీటెక్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఐటిఐ, పారామెడికల్, కళాశాలలు బంద్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్త బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం పాలు మార్లు మాట ఇచ్చి మాట తపింది పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదు అని ఇప్పటికైనా ప్రభుత్వం అలోచించి విద్యార్థులకు పెడింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివ శంకర్ టౌన్ కమిటీ సభ్యులు చరణ్, బబ్లు, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెల్త్ చెకప్ చేస్తున్న డాక్టర్ అశ్విని కుమార్





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 28:** యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు మేరకు స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్ లో భాగంగా బీసీ గర్ల్స్ హాస్టల్ విసిట్ చేసి పిల్లల యొక్క హెల్త్ చెక్ చేసి , ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సరియగు మందులు ఇవ్వటం జరిగింది, అదేవిధంగా కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పైన అవగాహన నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు,వ్యక్తిగత పరిశుభ్రత , సుబ్రంగా చేతులు కడుకోవటం ఎలా అనేది, కౌమార దశలో ఉన్న ఆడ పిల్లలకు నెలసరి సమయం తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని కుమార్ గోపాల్హెచ్ డబ్ల్యు ఓ స్వప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి పార్తివ దేహానికి నివాళులు

- నివాళులర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సి వెంకట్ రామ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 28:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి శ్రీ తన్నీరు సత్యనారాయణ మరణ వార్త తెలుసుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సి వెంకట్ రామ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిలు సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 28:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అనధికారికంగా విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. మంగళవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు..అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఈ రోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరు అయ్యారని రిజిస్టర్ ను పరిశీలించారు. విధులకుఅనధికార గైర్హాజర్ అయిన ఆయుర్వేదిక్ డాక్టర్ ను సస్పెండ్ చేస్తూ మిగతా వైద్యులకు షోకాస్ నోటీసులు జారీ చేనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి లో వార్డులను కలియ తిరిగారు, వార్డులను, పరిసరాలను, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్యులు అందరూ రోజు విధులకు హాజరు కావాలని నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవు అనిహెచ్చరించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు మంచిగా వైద్యం అందిస్తున్నారా, సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో వర్షం నీరు నిలువ ఉండడంతో నీరు బయటకు వెళ్లేలా మార్గం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ చిన్ను నాయక్, తాసిల్దార్ లాల్ బహదూర్, వైద్యులు శ్రీనివాస్, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

- తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 28:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎంపీ క్యాంటీస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆదేశానుసారం మంగళవారం జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి, నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ మరియు ఎన్ఎంఆర్ కాంసెన్సీ ఇంచార్జ్ మంగ అశోక్ ముదిరాజ్, నాయకులు కాశ బోయిన శేఖర్ ముదిరాజ్, సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, వేణుగోపాల్ ముదిరాజ్, శేర్లింగంపల్లి రవికుమార,ప్రవీణ్ ముదిరాజ్ కిషోర్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ రంజిత్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ, బీసీ బిడ్డ వి నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ మహాశయులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## కార్తీక మంగళవారం వైభవం - ఆంజనేయ ఆలయంలో మహా అన్నదానం

**ప్రత్యేక పూజలతో ప్రారంభమైన కార్యక్రమం - మహా అన్నదానంతో ముగింపు**


**దాత దంపతులు రవి కిషోర్-స్వాతి కుటుంబ సమేతంగా సేవా యజ్ఞంలో భాగస్వామ్యం**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం భక్తి నాదాలతో మార్మోగింది**

**"సేవే మన జీవన సాఫల్యం" - అన్నదాన అనంతరం దంపతుల హృదయాన్ని తాకిన మాట**

**అర్చకులు రామపంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 28:** కార్తీక మంగళవారం సందర్భంగా నిజాంపేట్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అర్చకులు రామపంతులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, అలంకరణలు వైభవంగా జరిగాయి. ఈ పుణ్యదినం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాతలుగా రవి కిషోర్–స్వాతి దంపతులు తమ పిల్లలు సాక్షి, ధనుష్‌తో కలిసి పాల్గొని, వందలాది మంది భక్తులకు భోజనం అందించారు. అన్నదానం అనంతరం దంపతులు మాట్లాడుతూ, "కార్తీక మాసం అనేది భక్తి, సేవల సమ్మేళనం. ఆంజనేయ స్వామి కృపతో ఇలాంటి సేవ చేయడం మా జీవితానికి సార్థకం" అని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గుడి ప్రాంగణం మొత్తం "జై ఆంజనేయ" నినాదాలతో మార్మోగింది.

## తేమ శాతం మిషన్ సీజ్ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 28:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డులో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా పర్యటించిలైన్ ఉన్న కరెంటు పోల్ తొలగించి కొత్త పోల్ ఏర్పాటు చేయాలి అని కరెంటు ఎస్ సి కి ఆదేశాలు జారీ మార్కెట్ లో ఉన్న షెడ్ లకి డోరి లు కట్టాలని మార్కెట్ అధికారులకు ఆదేశాలు జారీ గుంతలు ఉన్న ప్లేస్ లో మొరం పోయాలి లెవల్ చేయాలి అని ఆదేశాలు జారీ మాయుచ్చేర్ వచ్చిన ధాన్యం ఎత్తడానికి వెంటనే లారీ పంపించాలి అని కాంట్రాక్టర్ ని ఆదేశించిన కలెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇటీవల కురిసిన వర్షాలకు షెడ్ల మీద నుండి వర్షం నీరు కారడం వలన ధాన్యం కొట్టుకుపోతోంది అని రైతులు కోరడంతో డోరి లు నిర్మించాలని మార్కెట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మార్కెట్ యార్డు మొత్తం తిరిగి పరిశీలించారు. ధాన్యం కుప్పలు ఆరబోయడానికి కాంక్రీట్ సరిగా వేయక గుంతలు ఏర్పడింది. కాంక్రీట్ మధ్యలో గుంతలు ఉంది ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొరం పోసి లెవల్ చేయాలి అని చెప్పారుమార్కెట్ యార్డు లో లో లెవల్ లైన్ ప్రమాదకరంగా ఉంది లైన్ మార్చి కొత్త పోల్ ఏర్పాటు చేయాలి అని కరెంటు ఎస్సీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు పాత మాయిచ్చేర్ మిషన్ లో తేమ శాతం ఎక్కువగా వస్తుంది అని దానిని సీజ్ చేసి ఇంకో మాయిచ్చేర్ మిషన్ తెప్పించి చెక్ చేసి తేమ శాతం చెక్ చేశారు. మార్కెట్ లో ఉన్న ధాన్యం వెంటనే తేమ శాతం చెక్ చేసి వెంటనే కొనుగోలు చేయాలని అధికారుల్ని ఆదేశించారు కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి 2 గంటల్లో రామన్నపేట మార్కెట్ యార్డు కి లారీ పంపించాలని ఆదేశించారు

## మాలల రణభేరిను సభను విజయవతం చేద్దాం

- మాల మహానాడు జిల్లా కార్యదర్శి మాల జగన్
- మాలలు పోరాటానికి సిద్ధం కావాలి
- మాల మహానాడు షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు సుంకం నరసింహ



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 28:** రంగారెడ్డి జిల్లా, కేశంపేట్ మండలం, సంగెం ,మంగళ్ గూడెం గ్రామలలో మాలల రణభేరి మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా కార్యదర్శి మాల జగన్ , షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు సుంకం నరసింహ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 23వ తేదీన సరూర్నగర్ లోని జరగబోయే మాలల రణభేరి మహాసభను చేయాలని పిలుపునిచ్చారు. మాలలు హక్కులకై ఉద్యమించాలని కోరారు. మాల ప్రజలు తమ ఉనికి చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాల మహానాడు డివిజన్ నాయకులు బట్టు గాలయ్యా, నరేష్, అశోక్,కేశంపేట్ మండల అధ్యక్షులు నాగేటి పెంటయ్య, ఉపాధ్యక్షులు బేగరి నరసింహ, సంగెం గ్రామ అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు అనిల్, కోశాధికారి ఎం శేఖర్, మురళి మంగళ గూడెం గ్రామ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ఉపాధ్యక్షులు రవీందర్, కార్యదర్శి శ్రీశైలం, ప్రచార కార్యదర్శి వెంకటేష్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పాపం ఎవరిది?

- విద్యుత్ అధికారులుదా? ● గేదెలను కోల్పోయిన రైతులదా?
- విద్యుత్ ఘాతంతో రెండు గేదెలు మృతి...



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 27:** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన కన్నెబోయిన నరసింహ తండ్రి శంకరయ్య వారు మధ్యాహ్నం పశువులను మెపుతున్న సందర్భంలో తెగిపడిన తీగలకు 2 గేదలు తాకడంతో అక్కడికక్కడే రెండు మృతి చెందడంతో రెండు గేదెలు ఖరీదు దాదాపు లక్ష ఇరువది వేల రూపాయల విలువ గల పాడి గేదెలు కళ్ళముందే విద్యుత్ ఘాతంతో చనిపోవడంతో రైతు కన్నీరు పెట్టుకున్నాడు విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి గేదెలకు నష్టపరిహారం కల్పించాలని పలువురు అధికారులను విజ్ఞప్తి చేశారు విద్యుత్ అధికారులు నేటికైనా మండల వ్యాప్తంగా పర్యవేక్షించి ఎక్కడైతే లూస్ పోల్స్ ఉన్నాయో ఎక్కడైతే కరెంటు తీగలు క్రిందికి ఉన్నాయో వాటిని సరి చేసే పని చేయాలి ఈ వారంలో రెండుసార్ల కరెంట్ షాక్ తో మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కానవస్తుంది రామన్నపేట నుంచి లక్ష్మాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా స్తంభాలు నాటడం ద్వారా ఆ స్తంభాలకు సీసీ చేయకపోవడం ద్వారా రేపు భవిష్యత్తులో హై టెన్షన్ కరెంటు కావున ఎప్పుడు కూలి ఎంతమంది ప్రాణాలకు ఎంతమంది మూగజీవాలకు దారితీస్తుందో అర్థం కావడం లేదు ఓ అధికారులారా ఒక్కసారి ఆలోచించండి ఈ పాపం ముమ్మాటికి మన అందరిదీ

# డిజిటల్ మీడియాకు చట్టబద్ధత తప్పనిసరి

- కీలక గుర్తింపు కోసం ప్రజాభవన్‌లో యూనియన్ వినతి
- చట్టబద్ధత, అక్రిడేషన్ ప్రధాన డిమాండ్లు: డిజిటల్ మీడియాకు అధికారిక గుర్తింపుపై యూనియన్ ఫోకస్.
- ప్రజాభవన్ ఇన్చార్జి చిన్న రెడ్డి, అధికారిణి దివ్యతో చర్చలు: సమస్య పరిష్కారానికి కార్యాచరణ కోరిన ప్రతినిధులు.
- ఉన్నత స్థాయిలో తక్షణ స్పందన: సమాచార కమిషనర్ కు సమస్య పరిష్కార బాధ్యత అప్పగింత.
- డిజిటల్ మీడియా జర్నలిస్టుల భవిష్యత్తుకు భద్రత కోరుతూ విజ్ఞప్తి.
- యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర కమిటీ సభ్యుల భాగస్వామ్యం.







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 28:** డిజిటల్ మీడియా రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ నేడు ప్రజాభవన్‌లో కీలక సమావేశం నిర్వహించింది. యూనియన్ ప్రతినిధులు ప్రజాభవన్ ఇన్చార్జి శ్రీ చిన్న రెడ్డి, అధికారిణి శ్రీమతి దివ్యలను కలిసి, ఈ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల భద్రత, గుర్తింపు అంశాలపై కూలంకషంగా చర్చించి, వినతిపత్రాన్ని అందజేశారు. **అక్రిడేషన్ కార్డులు, చట్టబద్ధతే ప్రధాన లక్ష్యం:** వినతిపత్రంలో యూనియన్ నాయకులు డిజిటల్ మీడియాకు తక్షణమే చట్టబద్ధత కల్పించాల్సిన అవసరాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ మాధ్యమానికి అధికారిక గుర్తింపు లేకపోవడం వలన, అందులో పనిచేస్తున్న జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు, భద్రత, ప్రభుత్వ అక్రిడేషన్ కార్డులు లభించడం లేదని వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. **అధికారుల నిర్మాణాత్మక స్పందన:** యూనియన్ సమర్పించిన వినతిపత్రంపై ప్రజాభవన్ అధికారులు సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించారు. డిజిటల్ మీడియా ప్రాముఖ్యతను గుర్తించిన అధికారులు, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉన్నత స్థాయిలో చర్యలు తీసుకున్నారు. వెంటనే సమాచార శాఖ కమిషనర్ కు ఫోన్ లో మాట్లాడి, డిజిటల్ మీడియా జర్నలిస్టుల న్యాయమైన సమస్యలపై దృష్టి సారించి, నిర్మాణాత్మక పరిష్కారాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేష్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ లతో పాటు రాష్ట్ర నాయకులు కే వెంకటాచారి, మంద వేణుగోపాల్, తలశిలా యుగేందర్, కడమంచి చెన్నయ్య, కర్ణకుమార్, కొమ్ము గణేష్, తాడూరి సంపత్, జే జగదీశ్, గుండమల్ల శ్రీనివాస్, ఉదయ్, వై కుమార్, ఎం రమేష్, జి రాజేష్, ఎన్ సులక్షణ, బి వెంకటేశ్వర్లు, ఎస్ కే చాంద్ పాషా, సెగ్గెం కిరణ్, లింగన్న, కారేం ప్రశాంత్, డి అనంతయ్య, వి అశోక్, ఆర్ గణేష్, పి కృష్ణయ్య, జి మహేష్, టి సతీష్, డి రాజు తదితరులు పాల్గొన్నారు. డిజిటల్ మీడియాకు అధికారిక గుర్తింపు లభించే వరకు తమ కృషి కొనసాగుతుందని యూనియన్ ప్రకటించింది.

# ఇండియన్ హైట్స్ పాఠశాలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

- ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచనలు




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 28:** షాద్‌నగర్ పట్టణంలోని ఇండియన్ హైట్స్ పాఠశాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ సజ్జల భువనేశ్వర్, ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ట్రాఫిక్ క్రమశిక్షణపై అవగాహన పెంపొందించేల కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ....ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా సమాజంలో భద్రతా వాతావరణం నెలకొంటుంది. రహదారులపై నిర్లక్ష్యం ప్రాణాపాయం కలిగించగలదని గుర్తుంచుకోండి. ట్రాఫిక్ పోలీసుల సూచనలు మన రక్షణ కోసమేనని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని చెప్పారు. మైనర్లు వాహనం నడపడం చట్టవిరుద్ధం. తల్లిదండ్రులు పిల్లలపై కచ్చితంగా పర్యవేక్షణ వహించాలి. వాహనం నడిపే ముందు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్‌బెల్ట్ లేకుండా కారు డ్రైవ్ చేయడం ప్రాణాలకు ముప్పుగా మారుతుంది. ఒక క్షణం నిర్లక్ష్యం కుటుంబాల జీవితాలను శాశ్వతంగా మార్చివేయగలదని హెచ్చరించారు. ట్రాఫిక్ సేఫ్టీ వీడియో క్లిప్‌లు, పోస్టర్లు, స్లైడ్ ప్రెజెంటేషన్ల ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతా అంశాలను సీఐ చంద్రశేఖర్ బృందం వివరించింది. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు పలు ఉదాహరణలు, నిజ జీవిత ఘటనలను చూపించి జాగ్రత్తలు తీసుకోవాలనే సందేశలను చేశారు. పాఠశాల చైర్మన్ సజ్జల భువనేశ్వర్ మాట్లాడుతూ...ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థుల్లో బాధ్యతా భావం పెంచుతాయి. చిన్న వయసులోనే క్రమశిక్షణా విలువలు నేర్చుకుంటే భవిష్యత్తులో సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ...విద్యతో పాటు జీవన భద్రతా నియమాలు నేర్పడం మా పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. చివరగా విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తాం...సురక్షితంగా సాగుతాం అనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బందికి పూలమాలలతో సత్కారం నిర్వహించి, సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవగాహన వారోత్సవం.!

- సెంట్రల్ విజిలెన్స్ ఆర్గనైజేషన్ పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి







**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 28:** అక్టోబర్ 27 నుండి నవంబర్ 2,2025 వరకు ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని,ప్రతి శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో,అవినీతి రహితంగా,పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ ఫోర్స్ మెంట్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్' సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అధికారులు మరియు సిబ్బందిచే "సమగ్రత ప్రతిజ్ఞ' చేయించారు. సెంట్రల్ విజిలెన్స్ అవర్నెస్ ఆర్గనైజేషన్ పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా విజిలెన్స్ వారోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శాఖ ఉద్యోగి బాధ్యత విజిలెన్స్, విజిలెన్స్ అందరి బాధ్యత, ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుంది. ప్రతి శాఖ ఉద్యోగి తన శాఖ పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని,ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం,పారదర్శకతను పాటించడం,బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, రీజినల్ విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ వైభవం

- నవనీత్ గృహంలో కనుల పండువగా మహోత్సవం: అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యం
- వేద మంత్రాల మధ్య ఘనంగా జరిగిన స్వామి, అమ్మవార్ల కళ్యాణ ఘట్టం
- భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 28:** నిజాంపేట్ పరిధిలోని ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం భక్తులు నవనీత్ గృహంలో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోరిక మేరకు ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ, అర్చకులు పవన్ స్వామి శాస్త్రోక్తంగా ఈ పవిత్రమైన వేడుకను నిర్వహించారు. **భక్తి తన్మయత్వం:** కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారిని, అమ్మవారిని పట్టు వస్త్రాలు, ఆభరణాలు మరియు వివిధ రకాల సుగంధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల హరినామ సంకీర్తనల మధ్య జరిగిన స్వామివారి కళ్యాణం కనుల పండువగా సాగింది. ఈ అపురూప ఘట్టాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. **అర్చకులు పవన్ స్వామి సందేశం:** ఈ సందర్భంగా అర్చకులు పవన్ స్వామి మాట్లాడుతూ..భక్తులు నవనీత్ గృహంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం చాలా ఆనందాన్ని ఇచ్చింది. స్వామి, అమ్మవార్ల దివ్య ఆశీస్సులు ఈ కుటుంబంపై, ఇక్కడికి విచ్చేసిన భక్తులందరిపై నిరంతరం ఉండాలని కోరుకుంటున్నాను."కళ్యాణ మహోత్సవం పూర్తైన అనంతరం అర్చకులు పవన్ స్వామి మరియు నవనీత్ కుటుంబ సభ్యులు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలోకి పంపించాలి: సూపర్వైజర్ పరిమి రజిని




**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 28:** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం బుగ్గ బాయ్ గూడెం అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని పాల్గొని తల్లులకు ప్రీస్కూల్ పిల్లల గురించి అవగాహన కల్పించడం జరిగింది. 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలని అంగన్వాడీ కేంద్రంలో పంపించాలని కేంద్రంలో ఆటపాటల ద్వారా అభినయ గేయాలు, కథలు, ఎల్కేజీ, యూకేజీ పాఠాలు నేర్పిస్తారని పిల్లలని తప్పక పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శారద, టీచర్ రజిత, అంగన్వాడి టీచర్ రోజా, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో సాకారులుగా ఉండాలి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 28:** పట్టణ అభివృద్ధిలో సాకర్లుగా ఉండాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ కోరారు. పురపాలక సంఘానికి రూ.. 59 కోట్ల మంజూరీ చేయించినందుకు శాసనసభ్యులు వైద్యులు మురళి నాయక్ ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, సిపిఐ పార్టీ పురపాలక సంఘ మాజీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి సిపిఐ పార్టీ బృందంతో కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. మానుకోట పురపాలక సంఘనికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మానుకోట మున్సిపాలిటీకి అభివృద్ధికి నిధులు కావాలని రాష్ట్ర ప్రభుత్వంతో రూ.59 కోట్లు నిధులు మంజూరీ చేయించిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ బృందం కలిసి బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మానుకోట మున్సిపాలిటీకి రూ.. 59 కోట్లు రావడం సంతోషమని మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధికి వార్డులు, విలీన గ్రామాలు ఏరియాలో వీధులు అభివృద్ధి కావడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ని అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మురళి నాయక్ మాట్లాడుతూ మానుకోట అభివృద్ధికి కృషి చేస్తానని సిపిఐ మిత్రులు అభివృద్ధిలో కలిసి రావాలని తెలిపినట్లు మరి తెలిపారు. శాసన సభ్యుని కలిసిన వారిలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పెరుగు కుమార్ రేసపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవిల్లి రవి చిదిరాల జ్ఞానేశ్వర్ ఎండి మహమూద్ జలగం ప్రవీణ్ కూరాకుల పాల్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# 31న జరిగే డిఇఓ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి: ఏఐటీయూసీ




**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 28:** మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యల పరిష్కారానికి గాను ఈ నెల 31వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమానికి సంబందించిన వినతిపత్రాన్ని జిల్లా ఇంచార్జి విధ్యాశాఖాధికారి సిద్ధార్ధరెడ్డి కి అందచేయడం జరిగినది ఈ కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు, అల్పాహారం బిల్లులు తొమ్మిది నెలలు గా పెండిగ్ లో ఉంటే వంటలు ఎలా చేస్తారు అన్నారు,అలాగే ఒకే కూరకు డబ్బులు ఇస్తూ, రెండు కూరలు వండ మని ఒత్తిడి చేస్తే వంట కార్మికులు ఎలా వండాలి అన్నారు, కనుక పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, మెనూ చార్జీలు పెంచకుండా రెండు కూరలు, మూడు కోడిగుడ్లు వడ్డించడం సాధ్యం కాదు అన్నారు, అందు కోసం ఈ నెల 31వ, తేదీన జరిగే జిల్లా విద్యాశాఖాదికారి గారి కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి వంట కార్మికులు వంటలు బందు పెట్టి ప్రతీ ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు,,, ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి,మాలగాని కమలక్క, పౌర రాధ, రేవూరి రాజేందర్ గారలు పాల్గొన్నారు

# టిడిపి నాయకుడు మృతి..

- అంత్యక్రియలకు 10 వేలు ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ కేశప్ప

**తొలి అక్షరం/బొమ్మనహల్ అక్టోబర్ 28:**-మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు గుండయప్ప వారి తిమ్మయ్య (70) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు,విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కేశప్ప,చేతుల మీదుగా తిమ్మయ్య వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,మట్టి ఖర్చులకు నిమిత్తం 10 వేలు రూపాయలు అందజేశారు, ఇందులో మాజీ ఎంపీటీసీ హెచ్.ఆనంద్, కలిసి కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెపుతూ,తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజులకొత్తపల్లి చెరువు కట్ట చీలింది...

- ఇంకెప్పుడు పని మొదలు మురళి నాయక్
- వావిలాలలో ఊరు మొత్తం మునిగిపోయింది – రైతు ప్రభుత్వం మాటల్లోనే మిగిలింది!
- చేతికొచ్చిన పంట కళ్లముందే జలమయం .. రైతు కన్నీరు, ప్రభుత్వ మౌనం
- తొమ్మిది నెలలు గడిచినా కట్టకు మట్టి రాలేదు, మాటలకే పట్టు
- “టెండర్ పిలిచాం” అన్న ఎమ్మెల్యే మురళి నాయక్ – కానీ పనులు ఎక్కడ?
- వ్యవసాయం చేయలేక రైతులు చేతులు ముడుచుకుని చూసే దుస్థితి
- రైతు పేరు మీద ఓట్లు.. రైతు కష్టానికి మాత్రం మౌనం!
- వరద నీరు వావిలాలా ఊరంతా చుట్టేసింది – ఇళ్లు, ఆస్తులు నీటిలో కలిసిపోయాయి
- ప్రజల్లో మండుతున్న ఆగ్రహం “ఎవరికి బాధ్యత?” అన్న ప్రశ్నకు సమాధానం లేదు
- కాలం గడుస్తోంది... కానీ కట్ట పునరుద్ధరణ మాత్రం కలగానే మిగిలింది
- “మా కట్ట మట్టి మరిచారు... ఎన్నికల్లో మేము మరిచిపోం!”








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 28:** నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామ చెరువు కట్ట 2024 ఫిబ్రవరి 9న జరిగిన భారీ వర్షాల తాకిడికి తెగిపోయింది. క్షణాల్లో చెరువులోని మొత్తం నీరు దిగువకు ప్రవహించి, రాజులకొత్తపల్లి నుండి రావిరాల వరకు ఊరు మొత్తాన్ని జలమయం చేసింది.“చేతికొచ్చిన పంట మునిగిపోయింది%ౌ% వావిలాలలో ఊరు మునిగిపోయింది!” అంటూ రైతులు కన్నీరు పెట్టుకున్నారు. పొలాల్లో ఇసుక మేటలు కప్పేసి, పంట భూములు సాగుకు పూర్తిగా అనర్హమయ్యాయి.ఈ సంఘటన తర్వాత మూడు రోజులకు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అక్కడికి వచ్చి, “తక్షణమే కట్ట పునరుద్ధరిస్తా” అని మాటిచ్చినా%ౌ% ఇప్పటివరకు ఒక్క మట్టి కూడా కట్టపై పడలేదు.రైతులు తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు “ప్రతీ రోజు కట్ట పక్కన చూస్తుంటే మన భూముల కన్నీరు వినిపిస్తుంది. ఎమ్మెల్యే గారు ‘టెండర్ పిలిచాం’ అంటున్నారు. కానీ ఆ టెండర్ ఎక్కడ? కట్ట మట్టే లేదు!”ఇంతకాలం గడిచినా పనులు మొదలు పెట్టకపోవడంతో రైతులు ఈ ఏడాది కూడా వ్యవసాయం చేయకుండా చేతులు ముడుచుకున్నారు. “రైతు ప్రభుత్వం అని చెప్పేవారు రైతు కష్టమే చూడరా?” అంటూ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజల్లో ఎమ్మెల్యే మురళి నాయక్ పై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. రాబోయే ఎన్నికల్లో ఈ కట్టే ఓట్ల కట్టగా మారుతుందనే మాటలు వినిపిస్తున్నాయి.మా పంట మునిగిపోయింది మా ఆశలు కూలిపోయాయి కానీ మా గళం మాత్రం ఎన్నికల్లో వినిపిస్తుంది!” – రైతుల ఘాటైన హెచ్చరిక.

## నెల్లికుదురు పాఠకుడి కల నెరవేరేనా? శిథిల గ్రంథాలయంపై ఎమ్మెల్యే సంచలన హామీ

**‘ప్రశ్నించే గొంతు’ జర్నలిస్ట్ అశోక్ వినతికి ఎమ్మెల్యే మురళి నాయక్ తక్షణ స్పందన.**

**పాత గోడలు కూలుతున్నా... ప్రాణం పణంగా పెట్టి చదువుతున్న వందలాది మంది పాఠకులు.**

**కోతుల గుంపులు, వర్షపు నీళ్లు... జ్ఞాన దేవాలయ దీన గాథ!**

**స్థల పరిశీలనకు తాసిల్దార్‌కు ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్.**

**కొత్త భవనం నిర్మించేందుకు కృషి చేస్తానన్న హామీతో నెల్లికుదురులో హర్షాతిరేకాలు!**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 28:** జ్ఞాన దేవాలయం గగనమేనా? కూలిపోతున్నా పట్టించుకునేవారు లేరా? అంటూ దశాబ్దాలుగా నెల్లికుదురులో శిథిలావస్థకు చేరిన శాఖ గ్రంథాలయం దుస్థితిపై సామాజిక వేదికల్లో వినిపిస్తున్న ఆవేదనకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్ వినతికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్... త్వరలోనే గ్రంథాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, కొత్త భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని సంచలన హామీ ఇచ్చారు.**అక్కడ ఏం జరిగింది?** సోమవారం రోజున నెల్లికుదురు మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరయ్యారు. సరిగ్గా అదే సమయానికి అక్కడికి చేరుకున్న సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్.. దండం పెట్టి ఎమ్మెల్యే చేతికి ఓ వినతిపత్రం అందించారు.**పాఠకుల ప్రాణ సంకటం!** “అయ్యా, అది గ్రంథాలయం కాదు, ప్రాణ సంకటం!” అంటూ అశోక్ వినతిపత్రంలో గ్రంథాలయ ప్రస్తుత దుస్థితిని కళ్ళకు కట్టినట్లు వివరించారు. 1986లో బస్టాండ్ షెడ్‌గా మొదలైన ఈ గ్రంథాలయం... క్రమేపి శిథిలమైంది. 2010లో తాత్కాలికంగా రేకులు వేశారు కానీ, ప్రస్తుతం పాత గోడలు వర్షాలకు, కోతుల బెడదకు కూలిపోయే దుస్థితికి చేరాయి. 300 మందికి పైగా సభ్యత్వం కలిగి, నిత్యం వందలాది మంది పాఠకులు వచ్చే ఈ జ్ఞాన దేవాలయం... ఎప్పుడు కూలిపోతుందోనని భయాందోళనలో పాఠకులు చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.**ఎమ్మెల్యే ‘సంచలన’ ఆదేశం!**జర్నలిస్ట్ అశోక్ వినతిని సావధానంగా విన్న ఎమ్మెల్యే మురళి నాయక్... ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికక్కడే తాసిల్దార్ చంద నరేష్‌ను పిలిచి “ముందుగా స్థలాన్ని పరిశీలించండి. కొత్త భవనం నిర్మించేందుకు వెంటనే కార్యాచరణ సిద్ధం చేయాలి. నెల్లికుదురు పాఠకులకు ప్రమాదకర పరిస్థితులు ఉండకూడదు. నా వంతు కృషి చేస్తా!” అని ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే మురళి నాయక్ తక్షణ స్పందన, ఇచ్చిన హామీ పట్ల జర్నలిస్ట్ బొడ్డు అశోక్ సహా నెల్లికుదురు ప్రజలు, పాఠకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. శిథిల గ్రంథాలయానికి త్వరలో మోక్షం లభించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది





**- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మత్స్యకారులను పట్టించుకోలేదు..**

**- 5 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగేలా రూ.123 కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది**

**- గణప సముద్రం చెరువులో ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ**



**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 28:** మత్స్యకారుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం గణపురం మండలం కేంద్రంలోని గణప సముద్రం చెరువులో మంత్రి వాకిటి శ్రీహరి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి వంద శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వారికి కాకుండా, ఇతరులకు మత్స్యశాఖను కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడలేదన్నారు. తాను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మత్స్య శాఖను ప్రక్షాళన చేసానని మంత్రి తెలిపారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న చేప పిల్లల ద్వారా ఐదు లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మత్స్యకారులను పట్టించుకోలేదని, రాష్ట్రంలోని 5 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగేలా రూ.123 కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానిదన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... మత్స్యకారులు అభివృద్ధి చెందితే గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. స్థానికంగా చేపల ఉత్పత్తి పెరిగితే గ్రామస్థులకు చవకగా, ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, జలాశయాలు ఉన్నాయని, ప్రణాళికతో ఉపయోగిస్తే మత్స్య ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పిన బీర్ల

**- ప్రచారంలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 28:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజు లినవీన్ యాదవ్ ని కలసి శాలువా కప్పి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గెలుపు మనదే అంటూ ఆల్ ది బెస్ట్ చెప్పారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి కాలనీ,ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు,నవీన్ యాదవ్ పేరే చెబుతున్నారని జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమన్నారు.

## 40 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

**- 3గురు వ్యక్తులు అరెస్టు**

**తొలి అక్షరం/వేంపల్లె అక్టోబర్ 28:-** వేంపల్లె అటవీ రెంజ్ పరిధిలోని బోలగొందిచెరువు బీట్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 40 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు 3 గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డిఎఫ్ఓ వినీత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలోని అటవీ రెంజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డిఎఫ్ఓ వినీత్ కుమార్ మాట్లాడుతూ బోలగొందిచెరువు బీట్ పరిధిలోని గొరివి కనుమ అటవీ ప్రాంతంలో తమ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా ఎర్రచందనం రవాణా చేసేందుకు సిద్ధం అవుతున్న స్మగ్లర్లుపై వేంపల్లె ఎఫ్ఆర్ఓ పర్యవేక్షణలో దాడులు చేసినట్లు చెప్పారు. దాడుల్లో 40 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోగా దుంగలను రవాణా చేస్తున్న నలుగురి వ్యక్తుల్లో ముగ్గురిని అదుపులోకి తీసు కొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అరెస్టు చేసిన వారిలో సత్యసాయి జిల్లా,తలుపులు మండలం కు చెందిన మల్లికొండ, వీరాంజనేయులు, చెన్నకేశవులు ఉన్నట్లు చెప్పారు. అలాగే మనో హర్ నాయుడు అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు చెప్పారు. మనో హర్ నాయుడు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

## తుఫాను దృష్ట్యా ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దు

**- సీనియర్ ఐఏఎస్ అధికారి జోనల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్.పి.సిసోడియా**

**తొలి అక్షరం/ఒంగోలు అక్టోబర్ 28:-** తుఫాను దృష్ట్యా ప్రజలెవరూ తమ ఇళ్లలో నుంచి బయటకు రావద్దనీ సీనియర్ ఐఏఎస్ అధికారి జోనల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్.పి.సిసోడియా ప్రజలకు చెప్పారు.మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన కొత్తపట్నం మండలం పల్లెపాలెంలో పర్యటించారు.తీర ప్రాంతంలోని పరిస్థితి,చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించారు.స్థానికులతోనూ ఆయన మాట్లాడారు.తుఫాను దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని,మరో 24 గంటలపాటు ఇళ్లలోనే ఉండాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా సిసోడియా వెంట జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణ,మండల స్పెషల్ ఆఫీసర్,డిఆర్డిఏ పి.డి. నారాయణ,లైజనింగ్ ఆఫీసర్ కళావతి,ఎంపీడీవో శ్రీకృష్ణ,తహసిల్దార్ శాంతి,అధికారులు ఉన్నారు.



# ప్రజల సహకారమే నా బలం... అభివృద్ధి నా ఎజెండా

షాద్‌నగర్ అభివృద్ధికి వెనక్కి తగ్గేది లేదు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 28:** షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత.ప్రజల సహకారమే నా శక్తి. అభివృద్ధి కోసం నేనెప్పుడూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.మంగళవారం ఆయన షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఆయన ప్రజల ఆశలు నెరవేర్చడమే నా ధ్యేయం.అభివృద్ధి అంటే రాజకీయ లాభాలు కాదు, అది ప్రజల హక్కు. ఆ హక్కు సాధించడంలో నేను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. **రూ.105 కోట్లతో 140 కి.మీ. రహదారుల నిర్మాణం** నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 140 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.105 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి గ్రామం అభివృద్ధి వలయంలో కలవాలి. రోడ్డు అంటే కేవలం రవాణా కాదు. అది అభివృద్ధి దిశగా వెళ్లే మార్గం. ఒక్కో కిలోమీటర్‌కు సుమారు 75 లక్షల రూపాయల వ్యయంతో రహదారులు నిర్మిస్తున్నారు అని వివరించారు.రహదారుల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేదు. షాద్‌నగర్ అభివృద్ధి పథంలో ఎప్పటికీ ముందే సాగుతుందని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. **మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.18.75 కోట్లు** షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.18.75 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మూడు ప్యాకేజీల కింద సుమారు 35 పనులు చేపడుతున్నాం. సీసీ రోడ్లు, డ్రైన్లు, లైటింగ్‌తో పాటు పార్కుల అభివృద్ధి కూడా ఇందులో భాగమని ఎమ్మెల్యే తెలిపారు.గతంలో రెండు మూడు పార్కులు మాత్రమే అభివృద్ధి చేయడం జరిగింది. ఇప్పుడు అన్ని పార్కుల మీద దృష్టి పెట్టాం. పిల్లల కోసం ఆటపాటల పరికరాలు, వాకర్ల కోసం నడక మార్గాలు ఏర్పాటు చేస్తాం. పార్కులు సర్వాంగ సుందరంగా మారాలి ఇది నా లక్ష్యమని పేర్కొన్నారు. **గ్రామీణ రహదారుల జాబితా** చౌదరిగూడ, ఫరూక్‌నగర్, కేశంపేట, కొందుర్, కొత్తూరు, నందిగామ మండలాల్లో పలు గ్రామాలను కలిపే రహదారులు మంజూరయ్యాయి .చౌదరిగూడ మండలంలో వెంకిర్యాల- ఎదిర, చౌదరిగూడ-వీరన్నపేట్, కంకల్ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ఉమెంత్యాల్,ఫరూక్‌నగర్ మండలంలో షాద్‌నగర్- చటాన్‌పల్లి- కొడిచర్ల- కంసానపల్లి - ఉడిత్యాల్ వంటి పలు రహదారులు ఉన్నాయి.ఇక కేశంపేట, కొందుర్గు, కొత్తూరు, నందిగామ మండలాల్లో కూడా ఒక్కో రహదారి చొప్పున నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. **అభివృద్ధి అంటే వాగ్దానం కాదు...అది నా బాధ్యత.** ప్రజల అభిప్రాయమే నా బలం, విమర్శలతో కాదు కృషితోనే ముందుకు వెళ్తా.ప్రజలకు అవసరమైన పనులు ఎవరైనా చేస్తే సరిపోతుంది పేరు ఎవరిదైనా పర్వాలేదని ఎమ్మెల్యే అన్నారు.షాద్‌నగర్ అభివృద్ధి కోసం నేను ప్రతి నిమిషం కృషి చేస్తా. నిధులు వచ్చినా రాకపోయినా ప్రజలతోనే ముందుకు సాగుతానన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన నేత రఘునాయక్, అగ్గనూర్ బస్వం, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహా యాదవ్, గంగనమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

- పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల
- మరింతగా తగ్గుతుందన్న అంచనాలు



**హైదరాబాద్,అక్టోబర్28:** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రా యాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదుపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్



- కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు
- గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు

**విశాఖపట్నం,అక్టోబర్28:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# కేంద్రానికి దివాళాకోరు విధానం



## ఎల్‌ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర

## టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన

**విజయవాడ,అక్టోబర్28:** ఎల్‌ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్‌ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్‌ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్‌ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్‌ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు. ఇదిలావుంటే ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిందేనని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదానీకి మేలు చేసేందుకు ఎల్‌ఐసిని బలిచేస్తున్నారని అన్నారు.



# తిరుమలలో మంచు దుప్పటి

## - ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు

**తిరుమల,అక్టోబర్28:** మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

# ఆగని బెదిరింపులు..

## ఈసారి రజనీ, ధనుష్ టార్గెట్‌గా ఈమెయిల్



తమిళనాడులో బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. రాష్ట్రంలో వరుసగా సినీ, రాజకీయ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని వస్తున్న బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్, ప్రముఖ నటుడు ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. వీరితో పాటు టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుతంగై ఇంటిని కూడా పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపారు.వివరాల్లోకి వెళితే... చెన్నైలోని డీజీపీ కార్యాలయానికి ఒక ఈమెయిల్ అందింది. అందులో పోయెస్ గార్డెన్‌లోని రజనీకాంత్, ధనుష్ నివాసాలతో పాటు కీల్పాక్కంలో ఉన్న కాంగ్రెస్ నేత సెల్వపెరుతంగై ఇంటిని పేల్చివేస్తామని ఆగంతకులు హెచ్చరించారు. ఈమెయిల్ అందిన వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలను హుటాహుటిన రంగంలోకి దించారు. సంబంధిత ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఇటీవల కాలంలో తమిళనాడులో ప్రముఖులకు బాంబు బెదిరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. ఈ నెల 3న ముఖ్యమంత్రి స్టాలిన్, నటి త్రిష నివాసాలు, బీజేపీ కార్యాలయంతో పాటు డీజీపీ ఆఫీసుకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. అలాగే, అక్టోబర్ 13న కూడా సీఎం స్టాలిన్, రజనీకాంత్ ఇళ్లకు ఇలాంటి బెదిరింపు మెయిల్స్ రావడం గమనార్హం. ఈ వరుస ఘటనలతో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.తాజా ఘటన నేపథ్యంలో చెన్నై వ్యాప్తంగా భద్రతను పెంచారు. ఈమెయిల్ ఎవరు పంపారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. వరుస బెదిరింపుల వెనుక ఒకే ముఠా హస్తం ఉందా? లేక వేర్వేరు వ్యక్తులు ఈ చర్యలకు పాల్పడుతున్నారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.




# నాకు డబ్బు ముఖ్యం కాదు: ప్రియమణి

సినీ పరిశ్రమలో ఎప్పటినుంచో చర్చలో ఉన్న 'వేతన అసమానత' అంశంపై నటి ప్రియమణి తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. కథానాయకులతో పోలిస్తే తనకు తక్కువ పారితోషికం లభించిన సందర్భాలు ఉన్నప్పటికీ, తాను డబ్బు కంటే పాత్రలకే ఎక్కువ విలువ ఇస్తానని ఆమె స్పష్టం చేశారు. దక్షిణాది, ఉత్తరాది భాషల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియమణి తాజా ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నిజం చెప్పాలంటే, నా కెరీర్‌లో చాలాసార్లు నా సహనటుల కంటే తక్కువ పారితోషికం తీసుకున్నాను. కానీ ఈ విషయం నన్ను ఎప్పుడూ బాధపెట్టలేదు. ఎందుకంటే నేను డబ్బు కోసం సినిమాలు చేయను. నాకు పాత్ర నచ్చితే, అది ఎంత చిన్నదైనా సంతోషంగా ఒప్పుకుంటాను. సాధారణంగా స్టార్‌డమ్‌ను బట్టి పారితోషికం నిర్ణయిస్తారు, దాన్ని నేను గౌరవిస్తాను. అయితే ఒక పాత్రకు నేను అర్హురాలినని నాకు అనిపించినప్పుడు మాత్రం కచ్చితంగా డిమాండ్ చేస్తాను. కానీ అనవసరంగా రెమ్యూనరేషన్ పెంచమని అడగను. నటన వల్లే ప్రేక్షకులు మనల్ని గుర్తుంచుకుంటారు కానీ, మన పారితోషికం వల్ల కాదు" అని ప్రియమణి వివరించారు.ఇదే ఇంటర్వ్యూలో, దక్షిణాది, ఉత్తరాది పరిశ్రమల్లో పని విధానంలో ఉన్న తేడాల గురించి కూడా ఆమె ఆసక్తికరంగా మాట్లాడారు. "సౌత్‌లో ఉదయం 8 గంటలకు షూటింగ్ అంటే, సరిగ్గా ఆ సమయానికే మొదలవుతుంది. కానీ నార్త్‌లో మాత్రం ఆ సమయానికి నటీనటులు ఇంటి నుంచి బయల్దేరుతారు. వర్క్ డిసిప్లిన్‌లో ఈ తేడా స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆమె తెలిపారు.ప్రస్తుతం ప్రియమణి కెరీర్ పరంగా బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ', 'ది గుడ్ వైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకులను పలకరించిన ఆమె, త్వరలో తమిళ స్టార్ హీరో విజయ్ నటిస్తున్న భారీ చిత్రం 'జన నాయగన్'లో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.

# ఎడిసన్ ఆఫ్ ఇండియా : మాధవన్ మరో ప్రయోగం

రాకెట్రి : నంబి ఎఫెక్ట్‌కమర్షియల్ విజయం తర్వాత, ఆర్.మాధవన్ మరోసారి సైంటిస్ట్ పాత్రలో నటిస్తున్నాడు. రాకెట్ సైన్స్ పితామహుడిగా పేరున్న ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ (తమిళియన్) పాత్రలో అతడి నటనకు ప్రశంసలు కురిసాయి. 2022లో విడుదలైన ఈ చిత్రం ఉత్తమ ఫీచర్ ఫిలిం కేటగిరీలో జాతీయ అవార్డును సైతం అందుకుంది. ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో రూపొందించిన మాధవన్ టైటిల్ పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించాడు.
ఇప్పుడు మాధవన్ మరో సైంటిస్ట్ పాత్రలో నటిస్తున్నారు. భారతీయ సైంటిస్ట్ -ఇంజనీర్ జిడి నాయుడుగా అతడు తనను తాను తెరపై ఆవిష్కరించుకుంటున్నారు. పారిశ్రామిక మార్గదర్శకుడు నాయుడు పాత్రలో మాధవన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ చూడగానే..



సైంటిస్ట్ నాయుడు ఒరిజినల్ గెటప్‌లోకి మ్యాడీ ఒదిగిపోయిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. బట్టతల.. సోడాబుడ్డి కళ్లద్దంతో వృద్ధ ఇంజనీర్‌గా కనిపిస్తున్న మాధవన్ ని గుర్తు పట్టడం ఎవరికైనా చాలా కష్టం. వర్క్‌షాప్‌లో లోహానికి టంకం వేస్తూ అతడు నిజమైన ప్రయోగశీలిగా కనిపిస్తున్నాడు. జి.డి. నాయుడు ఎవరి పాఠాలు వినలేదు. అతడు సెల్ఫ్ టీచింగ్ ఇంజనీర్.. పారిశ్రామికవేత్తగా తనను తాను ఆవిష్కరించుకున్నాడు. ఎందరికో మార్గదర్శకుడుగా మారారు. ఆయనను %-%ఎడిసన్ ఆఫ్ ఇండియా%-% అని పిలుస్తూ ఈ ప్రపంచం అతడి గొప్పతనాన్ని కీర్తించింది.మ్యాడీ తాజా లుక్ చూడగానే అతడు మరో సైంటిస్ట్ పాత్రకు ప్రాణం పోస్తున్నాడని నెటిజనులు కీర్తిస్తున్నారు. ప్రతిష్ఠాత్మక బయోపిక్ కి గోవింద్ వసంత సంగీతం అందిస్తుండగా, అరవింద్ కమలనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.వర్గీస్ మూలన్ పిక్చర్స్ అధినేతలు వర్గీస్ మూలన్, విజయ్ మూలన్ .. ట్రైకలర్ ఫిల్మ్స్ అధినేతలు ఆర్. మాధవన్ - సరితా మాధవన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్లు గతంలో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ బయోపిక్ అయిన రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్‌ను నిర్మించిన సంగతి తెలిసిందే.ఈ బయోపిక్ చిత్రానికి కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సత్యరాజ్, జయరామ్, ప్రియమణి, దుషార విజయన్, తంబి రామయ్య, వినయ్ రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నటుడు యోగి బాబు కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రను పోషిస్తున్నారని కథనాలు వచ్చినా, దీనిని మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# 'మా ఇంటి బంగారం'...

## కొత్త సినిమా మొదలుపెట్టిన సమంత




గత కొద్ది నెలలుగా ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ స్టార్ హీరోయిన్ సమంత తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'మా ఇంటి బంగారం' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ఈ విషయాన్ని సమంత స్వయంగా తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' పతాకంపై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం.ఈ ప్రారంభోత్సవానికి సంబంధించిన కొన్ని ఫొటోలను సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వేడుకలో ఆమె నారింజ రంగు సల్వార్ కమీజ్‌లో ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఆమెతో పాటు తన పెంపుడు శునకం 'హాష్' కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ, "ఏం చూస్తున్నావ్? వాళ్లు షూటింగ్‌తో బిజీగా ఉన్నారు" అని సరదా క్యాప్షన్ జోడించారు.
"ప్రేమ, ఆశీర్వాదాల మధ్య 'మా ఇంటి బంగారం' ప్రయాణం ముహూర్తంతో ప్రారంభమైంది. మేం ఏం సృష్టిస్తున్నామో మీతో పంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఈ ప్రత్యేకమైన సినిమాను ప్రారంభిస్తున్న మాకు మీ ప్రేమ, మద్దతు కావాలి" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ నెలలోనే తన కొత్త సినిమా షూటింగ్ మొదలవుతుందని సమంత ఇటీవల అభిమానులకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా, ఇటీవల ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో పాల్గొన్న సమంత తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లపై మాట్లాడారు. "నా విడాకులు, అనారోగ్యం.. ప్రతీది ప్రజల ముందు బహిర్గతమైంది. బలహీనంగా ఉన్నందుకు నిరంతరం విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొన్నాను" అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు.అల్లు అర్జున్ నటించిన 'పుష్ప: ది రైజ్' చిత్రంలోని 'ఊ అంటావా' పాటలో నటించడంపైనా ఆమె స్పందించారు. "అటువంటి పాటలు నేను చేయగలనా లేదా అని పరీక్షించుకోవడానికే చేశాను. నన్ను నేను ఎప్పుడూ సెక్సీగా భావించలేదు. అది కేవలం ఒక సవాలుగా తీసుకుని చేసిన ప్రయత్నం మాత్రమే" అని సమంత వివరించారు

# 'జైలర్ 2'లో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ విద్యాబాలన్.!



రజనీకాంత్ కెరియర్లో చెప్పుకోదగిన సినిమాల జాబితాలో తప్పకుండా కనిపించేది 'జైలర్'. సన్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి నెల్సన్ దర్శకత్వం వహించాడు. 200 కోట్లకి పైగా బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, 600 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. కథాకథనాలతో పాటు, అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచింది. అలాంటి ఈ సినిమాకి సీక్వెల్ రూపొందుతోంది.'జైలర్ 2' సినిమాకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. మొదటి భాగంలో ఉన్న ఆర్టిస్టులు ఈ సీక్వెల్ లో కొనసాగనున్నారు. అయితే బాలీవుడ్ నుంచి ఒక సీనియర్ స్టార్ ను .. సీనియర్ హీరోయిన్ ను తీసుకున్నట్టుగా సమాచారం. ఆ సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి అయితే, ఆ బాలీవుడ్ భామ విద్యాబాలన్. ఈ ఇద్దరివీ ఈ సినిమాలో కీలకమైన పాత్రలనీ .. చాలా పవర్ఫుల్ పాత్రలని తెలుస్తోంది. 'జైలర్'లో లోకల్ రౌడీగా వినాయకన్ చెలరేగిపోయాడు. అయితే ఈ సీక్వెల్లో విలన్ గా మిథున్ చక్రవర్తి కనిపించనున్నాడు. ఆయన కూతురు పాత్రలో విద్యాబాలన్ కనిపించనుందని అంటున్నారు. 'జైలర్ 2' 1000 కోట్లు రాబట్టడం ఖాయమనే నమ్మకంతో రజనీ అభిమానులు ఉన్నారు. వాళ్ల అంచనాలను ఈ సినిమా ఎంతవరకూ అందుకుంటుందో .. వాళ్ల ఆశలను ఎంతవరకూ నిజం చేస్తుందో చూడాలి మరి.



# డకాయిట్ కొత్త రిలీజ్ డేట్

శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డకాయిట్'. మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్. ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. తొలుత ఈ సినిమాలో శృతి హాసన్‌ని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ, అనుకోకుండా ఆమె ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. ఆ తర్వాత మృణాల్ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేద్దామని భావించారు. కానీ, అనుకోని కారణాల వల్లా ఆ తేదీకి సినిమా రిలీజ్ చేయడం కుదరకపోవడంతో కొత్త విడుదల తేదని ప్రకటించారు. వచ్చే ఏడాది ఉగాది కానుకగా ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. మార్చి 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఇందుకు సంబంధించి కొత్త పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. 'ఈసారి మామూలుగా ఉండదు.. వెనక్కి తిరిగి చూసేది లేదు' అని క్యాప్షన్ పెట్టారు. అడవి శేష్ నటించిన క్షణం, గూఢచారి సహా పలు సినిమాలకు కెమెరామెన్‌గా పని చేసిన షనీల్ డియో ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ సినిమాను సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు